
మెయిన్
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 8
సంచిక : 114
పేజీలు : 3
ఆదివారం 16 నవంబర్, 2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## తెరుచుకోనున్న శబరిమల ఆలయం

- 41రోజుల పాటు మండల పూజ

**టి మీడియా, నవంబర్ 15,శబరిమల :**



శబరిమల అయ్యప్ప భక్తులకు గుడ్ న్యూస్. మండల-మకరవిళక్కు సీజన్?లో భాగంగా అయ్యప్ప ఆలయం ఆదివారం తెరుచుకోనుంది. సాయంత్రం 5 గంటలకు ఆలయ తలుపులను ప్రధాన అర్చకుడు కందరారు మహేశ్ సమక్షంలో తెరవనున్నారు. ఈ క్రమంలో భక్తుల భద్రత, సౌకర్యాల కోసం అధికారులు ఏర్పాట్లు చేశారు. ఆదివారం సాయంత్రం ప్రారంభ పూజను ఆలయ ప్రధాన పూజారి అరుణ్ కుమార్ నంబూద్రి నిర్వహిస్తారు. ఆచారబద్ధంగా పూజ ప్రారంభమైన తర్వాత శ్రీకోవిల్ (గర్భగుడి) నుంచి తీసుకువచ్చిన జ్వాలను ఉపయోగించి పవిత్రమైన 18 మెట్లు వద్ద అధి (పవిత్ర మంట)ను వెలిగిస్తారు. సుమారు 6.30 గంటలకు ప్రధాన పూజారి ఆలయంలో అభిషేకం చేస్తారు. ఆదివారమే ఆలయాన్ని తెరిచినప్పటికీ వృశ్చిక మాసాన్ని పురస్కరించుకుని సోమవారం తెల్లవారుజామున 3 గంటలకు అధికారిక ఆచారాలు, కొత్త పూజారులు తలుపులు తెరవడంతో తీర్థయాత్ర సీజన్ ప్రారంభమవుతుంది. ఆ రోజు నుంచి భక్తులను అయ్యప్ప దర్శనం కోసం అనుమతిస్తారు.

# హామీలు అమలు సాధ్యమేనా..?

## ఎన్‌డిఎ "ముందు"న్న సవాళ్లు

## నిరుద్యోగ సమస్య పరిష్కారం ఎలా

**టి మీడియా, నవంబర్ 15,ఢిల్లీ బ్యూరో :**






ఎన్నికలు అంటేనే హామీలు. ఏ పార్టీ ఏ వరాలు ఇస్తుందో అని చాలా ఆసక్తిగా గమనిస్తుంటారు ఓటర్లు. తాజాగా ఫలితాలు వెల్లడైన బిహార్‌లోనూ ఈ హామీల హడావుడి బాగానే కనిపించింది. అయితే రెండు కూటములు పోటాపోటీ వరాలు కురిపించినప్పటికీ ఎన్డీయేకే పట్టం కట్టారు ఓటర్లు. కానీ ఇక్కడ తేలాల్సిన విషయం ఏంటంటే, ఈ హామీలు నెరవేర్చడం సాధ్యమేనా? ఎన్నో ఏళ్లుగా ఉన్న నిరుద్యోగ సమస్య ఎలా పరిష్కరిస్తారు. అసలు ఎన్?డీఏ ముందున్న సవాళ్లు, కర్తవ్యాలు ఏంటి? అన్నవి కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన అంశాలు. మరింతకీ సంకల్పపత్రం పేరిట బిహార్‌లో ఎన్?డీఏ ఇచ్చిన హామీలేంటి? వాటి అమలుకు చేయాల్సిందేంటి?

ఎన్నికల తంతు ముగిసింది. ఫలితాలు వచ్చేశాయి. విజయం సాధించేశాం. ఇక్కడితో పని అయిపోయిందని అని ఊరుకుంటే సరిపోదు. నిజానికి గెలుపు అనేది బాధ్యత ఇంకా పెంచుతుంది. ఈ నేపథ్యంలోనే బిహార్ ఎన్నికల ఫలితాల గురించి రకరకాల విశ్లేషణలు వస్తూనే ఉన్నాయి. ఎన్?డీఏ గెలిచింది సరే. కానీ కథ ఇక్కడితో ముగిసిపోలేదు. ముందు ముందు ఎన్?డీఏ కూటమి నేతలు నిర్వహించాల్సిన బాధ్యతలు, చేయాల్సిన పనులను గుర్తు చేశాయి ఈ ఫలితాలు. సాధారణంగా బిహార్ అనగానే నిరక్షరాస్యత, నిరుద్యోగం లాంటి సమస్యలు గుర్తుకు వస్తాయి. బిమారీ రాష్ట్రంగా ముద్రపడిపోయింది. ఇప్పుడే కాదు. ఎన్నో ఏళ్లుగా ఆ రాష్ట్ర పరిస్థితి ఇంతే. కొంత వరకూ పరిస్థితులు మెరుగుపడినప్పటికీ ఇప్పటికీ ఈ సవాళ్లు అలాగే ఉన్నాయి. ఎన్?డీఏకు ప్రజల మద్దతు లభించిందని ఫలితాలే చెబుతున్నాయి. ఇక మిగిలింది వాళ్ల ఆశలను, అంచనాలు అందుకునే విధంగా ఎన్?డీఏ కూటమి పని చేయడమే.

### హామీల వర్షం

ఎన్?డీఏ మానిఫెస్టో చూస్తే రాష్ట్రంలోని యువతకు కోటి ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రతి జిల్లాలో మెగా నైపుణ్య కేంద్రాల ఏర్పాటు, కేజీ టు పీజీ వరకు నాణ్యమైన ఉచిత విద్య, ఏడాదికి రూ.లక్ష వరకు సంపాదించేలా కోటి మంది మహిళలను 'లఖ్‌పతి దీదీ' లుగా మార్చడమే లక్ష్యం అన్నారు. ఇందుకోసం మహిళలు వ్యాపారాలు ప్రారంభించేందుకు రూ.2 లక్షల వరకు ఆర్థికసాయం, ఈబీసీలకు రూ.10 లక్షల వరకు ఆర్థిక ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు. రాష్ట్రంలో సామాజిక-ఆర్థిక పరిస్థితుల అంచనాకు సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేస్తామని, కర్పూరీ ఠాకూర్ కిసాన్ సమ్మాన్ నిధి కింద ప్రతి రైతుకు ఏడాదికి రూ.9వేలు పెట్టుబడి సాయం 3 విడతల్లో అందిస్తామన్నారు. అలానే బిహార్‌లో 7ఎక్స్‌ప్రెస్‌వేలు, 4నగరాల్లో మెట్రో రైలు, 5 ఏళ్లలో రూ.50 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించేలా పారిశ్రామికపార్కులు, ప్రతి జిల్లాలో తయారీ యూనిట్లు, మెడికల్ కాలేజీల ఏర్పాటు, గిగ్ వర్కర్లు, ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం కూడా కీలకంగా ఉన్నాయి.

### యువతకు కోటి ఉద్యోగాలు- సాధ్యమేనా..?

ముందుగా కోటి ఉద్యోగాల సంగతి చూస్తే, నిజానికి ఇన్నేళ్ల నిరుద్యోగ సమస్య పరిష్కా రం అన్నంత ఈజీ కాదు. అందుకే బిహార్ ఎన్నికలు జరిగిన ప్రతిసారీ ఫలితాలకు సంబంధించిన నిర్ణయాత్మక అంశాల్లో తప్పనిసరిగా నిరుద్యోగం అంశం ఉంటుంది. దాదాపు రెండున్నర దశాబ్దాలుగా ఇంతే. ఓటు బ్యాంకును ఇది ఎంత ప్రభావం చూపుతుందన్న విశ్లేషణలూ తరచూ వినిపిస్తూనే ఉంటాయి. అయితే ఈసారి ఇవి ఇంకాస్త ఎక్కువ జరిగాయి. ఇంతగా ప్రభావం చూపించడానికి కారణాలున్నాయి. లెక్కల పరంగా మాట్లాడితే, పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే ప్రకారం,

మిగతా 3లో..

## ఆర్‌జేడీ దురదృష్టం

- బీజేపీ కంటే 15లక్షల ఓట్లు వచ్చినా
- సీట్ల రేసులో వెనుకంజ

**టి మీడియా, నవంబర్ 15,ఢిల్లీ బ్యూరో :**




బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల వైచిత్రం గురించి తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. ఈసారి సీట్ల రేసులో ఏకైక అతిపెద్ద పార్టీగా బీజేపీ అవతరించింది. కానీ ఓట్ల రేసులో నంబర్ 1 స్థానంలో ప్రతిపక్ష ఆర్‌జేడీ నిలవడం గమనార్హం. అత్యధికంగా 89 సీట్లను సాధించిన బీజేపీకి 20.8 శాతం ఓట్లే పడగా, 25 సీట్లకు పరిమితమైన ఆర్‌జేడీకి ఏకంగా 23 శాతం ఓట్లు పడ్డాయి. 2020 ఎన్నికల్లోనూ దాదాపు ఇంతే శాతం ఓట్లను లాలూ పార్టీ పొందింది. ఓట్ల శాతం చెక్కుచెదరనప్పటికీ, సీట్ల సంఖ్య భారీగా తగ్గిపోవడం అనేది ఆర్‌జేడీకి ఆందోళన కలిగించే అంశం. మొత్తం మీద బిహార్ అధికార పీఠం కోసం జరిగిన పోరులో మరోసారి లాలూ-తేజస్విలను దురదృష్టమే వెంటాడింది.

### ఓట్ల వాటా చెక్కు చెదరకున్నా - సీట్లు డౌన్

విపక్ష మహా ఘట్బంధన్ కూటమికి పెద్ద దిక్కు ఆర్‌జేడీ. ఈసారి ఆ పార్టీ 143 సీట్లలో పోటీ చేయగా, 25 సీట్లనే గెలుచుకోగలిగింది. రాష్ట్రంలో 23 శాతం ఓట్లను ఆర్‌జేడీ పొందింది. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ పార్టీ 144 స్థానాల్లో పోటీచేసి, 75 సీట్లను కైవసం చేసుకుంది. ఆనాడు ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించిన ఆర్‌జేడీకి 23.11 శాతం ఓట్లు పడ్డాయి. ఈ లెక్కన గత ఎన్నికల కంటే ఈసారి లాలూ పార్టీకి ఓట్లు కొంతమేర తగ్గాయి. అయినప్పటికీ ఓట్ల వాటాలో నంబర్ 1 స్థానంలోనే నిలవడం విశేషం. ఓట్ల వాటా పెద్దగా చెక్కు చెదరనప్పటికీ, సీట్ల సంఖ్య 75 నుంచి 25కు తగ్గిపోవడం అనే అంశం ఆర్‌జేడీ వర్గాలను తీవ్ర నిరాశకు గురిచేసింది. 2010 అసెంబ్లీ ఎన్నికల్లో లాలూ పార్టీకి ఇంతకంటే దారుణంగా 22 సీట్లే వచ్చాయి. మళ్లీ ఈసారి అంతటి కనిష్ఠ స్థాయికి సీట్లు తగ్గిపోవడం లాలూ-తేజస్విలను షాక్‌లోకి నెట్టేసింది. కాంగ్రెస్ పార్టీ 61 స్థానాల్లో పోటీ చేసి దాదాపు 43 లక్షల ఓట్లను పొందింది. హస్తం పార్టీ గత ఎన్నికల్లో 19 సీట్లను సాధించగా, ఈసారి 6 సీట్లకు పరిమితమైంది. కాంగ్రెస్‌కు 2010 అసెంబ్లీ ఎన్నికల్లో ఇంతకంటే అధ్వానంగా 4 సీట్లే వచ్చాయి.

**బీజేపీ కంటే ఆర్‌జేడీకి 15 లక్షల ఎక్కువ ఓట్లు**

ఈ ఎన్నికల్లో ఆర్‌జేడీకి 1.15 కోట్ల ఓట్లు పడ్డాయి. బీజేపీకి దాదాపు 1 కోటి ఓట్లు పడ్డాయి. బీజేపీ కంటే ఆర్‌జేడీకి 15 లక్షల ఓట్లు ఎక్కువగా వచ్చాయి. బీజేపీకి అత్యధికంగా 89 అసెంబ్లీ సీట్లు వచ్చినా, ఆర్‌జేడీ కంటే తక్కువ ఓట్లు ఎందుకు పడ్డాయి ? అంటే, బీజేపీ 101 స్థానాల్లోనే పోటీచేయగా, ఆర్‌జేడీ 143 సీట్లలో పోటీ చేసింది. బీజేపీ కంటే 42 ఎక్కువ స్థానాల్లో పోటీ చేయడంతో ఆర్‌జేడీ సాధించిన ఓట్ల సంఖ్య పెరిగింది.

**బిహార్ పోల్-2025లో ఏ పార్టీకి ఎన్ని ఓట్లు - ఎన్ని సీట్లు ?**

ఆర్‌జేడీ : 23 శాతం ఓట్లు - 25 సీట్లు
బీజేపీ : 20.8 శాతం ఓట్లు - 89 సీట్లు
జేడీయూ : 19.25 శాతం ఓట్లు - 85 సీట్లు కాంగ్రెస్ : 8.71 శాతం ఓట్లు - 6 సీట్లు
ఎల్‌జేపీ : 4.97 శాతం ఓట్లు - 19 సీట్లు
సీపీఐ(ఎంఎల్)ఎల్ : 2.84 శాతం ఓట్లు - 2 సీట్లు
అధికార ఎన్‌డీఏ కూటమికి 202 సీట్లు

మిగతా 3లో..



## 'కాకెత్తుకెళ్లిన కార్తిక దీపం'

## బూడిదైన 4 తాటాకిళ్లు

**టి మీడియా, నవంబర్ 15 , విజయనగరం :**




ఏ ప్రమాదం ఏ వైపునుంచి వస్తుందో ఎవరూ చెప్పలేరంటారు పెద్దలు. అదృష్టం బాగోకపోతే అరటి పండు తిన్నా పన్ను విరుగుతుందనేది సామెత. కానీ కొన్ని సార్లు మనం ఎంత చక్కగా సహకరించినా పరిస్థితులు అనుకూలించక అనుకోని సంఘటనలు ఎదురవుతాయి. ఇప్పుడు ఇదంతా ఎందుకు అనుకుంటున్నారా.. ఈ ఘటన గురించి తెలిస్తే మీకు ఇలాంటి మాటలే వస్తాయి. కోతి కొబ్బరి చిప్పలు ఎత్తుకెళ్లడం సహజం. ఇంటి ఆవరణలో ఆరబెట్టిన పలు తినుబండాలను పక్షులూ పట్టుకుపోతాయి. కానీ ఓ కాకి ఏకంగా దీపం తీసుకెళ్లింది. దానికి తెలియకుండానే పెద్ద ప్రమాదాన్ని తెచ్చిపెట్టింది. 'వినడానికి విచిత్రంగా ఉన్నా కాకి నాలుగు ఇళ్లను కాల్చేసింది'. అదేంటి కాకి ఏంటి ఇళ్లకు నిప్పు పెట్టడమేంటి అనుకుంటున్నారా? కానీ ఇది నిజమే విజయనగరం జిల్లాలోని ఈ ఘటన జరిగిన తీరు తెలిస్తే మీరూ ఆ మాటే అంటారు.

### మంటలు అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

పూజలో ఉపయోగించిన దీపాన్ని కాకి ఎత్తుకెళ్లి పడేయటంతో నాలుగు తాటాకిళ్లు కాలి బూడిదయ్యాయి. జిల్లా గరివిడి మండలం కోనూరులో శుక్రవారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం స్థానికంగా ఓ ఇంటి డాబాపై కార్తికమాసం పూజలు చేసి, తులసి కోటలో దీపాన్ని ఉంచారు. దానిని కాకి ఎత్తుకెళ్లి ఓ తాటాకు ఇంటిపై పడేయడంతో మంటలు అంటుకున్నాయి. ఆ వరుసలో ఉన్న నంబూరి గోపి, రెడ్డి సాంబ, కొక్కెర మాలచ్చమ్మ, మహంతి లక్ష్మిలకు చెందిన 4 తాటాకిళ్లు కాలిపోయాయి. అగ్నిమాపక దళ సిబ్బంది చేరుకుని మంటలను అదుపు చేశారు. కౌలురైతుగా ఉన్న గోపి ఇటీవలే రబీ పెట్టుబడుల కోసం రూ.లక్ష అప్పుగా తెచ్చి ఇంట్లో ఉంచారు. ఆ నగదుతో పాటు అరతులం బంగారం కూడా కాలిపోయింది. తహసీల్దారు సీహెచ్ బంగార్రాజు ఘటనాస్థలాన్ని పరిశీలించి, సుమారు రూ.4 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా వేశారు. ప్రభుత్వం నుంచి ఆర్థికసాయం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు ఇటీవల కడప జిల్లాలో రోడ్డుపక్కన ఉన్న చెత్త బుట్ట పక్కనే కొన్ని కాగితపు ముక్కలు పడి ఉన్నాయి. ఆ సమయంలో అక్కడకు ఒక కాకి వచ్చింది. సాధారణంగా కాకులు ఆహారం కోసం వెతుకుతాయి కానీ, ఈ కాకి మాత్రం చెత్త వైపు వెళ్లి ఆ కాగితాన్ని తన నోటితో పట్టుకుంది. ఆ తర్వాత ఎంతో జాగ్రత్తగా దాన్ని తీసుకెళ్లి సమీపంలోని డస్ట్‌బిన్‌లో వేసింది. ఆ దృశ్యాన్ని అక్కడ ఉన్న ప్రజలు చూసి ఆశ్చర్యపోయారు. మొబైల్‌లో ఆ వీడియో కొన్నిరోజుల క్రితం వైరల్ అయింది. ఒక కాకి చేసిన ఈ చిన్న పని ఇప్పుడు సమాజానికి ఒక పెద్ద పాఠం అయింది. ప్రభుత్వం తరఫున ఎన్నో సార్లు ప్రచారం జరుగుతుంది, చెత్తను చెత్త బుట్టలో వేయండి, ప్లాస్టిక్ వాడకండి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి అని. కానీ ఈ సూచనలను చాలా మంది పట్టించుకోరు. అయితే ఈ కాకి మాత్రం మాటలతో కాదు, ఆచరణతో సందేశం ఇచ్చింది.

# రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి

**ఆలోచనలనూ పంచుకోగలిగాం : సీఎం చంద్రబాబు**

**టి మీడియా, నవంబర్ 15, విశాఖ :**



విశాఖలో జరుగుతున్న 30వ సీఐఐ-భాగస్వామ్య సదస్సు వాలిడిటరీ సెషన్?లో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. రెండు రోజుల సీఐఐ భాగస్వామ్య సదస్సు ఇవాల్టితో ముగుస్తుందన్నారు. వివిధ దేశాల నుంచి 30కి పైగా మంత్రులు ఈ భాగస్వామ్య సదస్సుకు హాజరయ్యారని తెలిపారు. భాగస్వామ్యాలు, పెట్టుబడులు, ఎంవోయూలు ఇలా 67 సెషన్లను రెండ్రోజుల్లో నిర్వహించగలిగామని సీఎం వివరించారు. దావోస్ తరహాలో ఈ సెషన్లను నిర్వహించగలిగామని హర్షం వ్యక్తం చేశారు. సదస్సు ద్వారా పెట్టుబడులు మాత్రమే కాదు ఆలోచనల్ని కూడా పరస్పరం పంచుకోగలిగామన్నారు. 60 దేశాలకు చెందిన ప్రతినిధులు భాగస్వామ్య సదస్సుకు హాజరయ్యారని తెలిపారు. 700కు పైగా బీటూబీ సమావేశాలు జరిగాయన్నారు. దేశానికి ప్రధాని మోదీ లాంటి బలమైన నాయకత్వం ఉందని, కేంద్రంలో రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వాలున్నాయని ధీమా వ్యక్తం చేశారు. 2047 వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగానే ప్రణాళికల్ని పాలసీలను తయారు చేసుకుంటున్నామని తెలిపారు. గడచిన రెండు రోజులుగా సీఐఐ భాగస్వామ్య సదస్సు ద్వారా రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని చంద్రబాబు వెల్లడించారు. ఈ పెట్టుబడుల ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా కలుగుతాయని తెలిపారు. కార్మిక, ఆర్థిక, ఇన్?ఫ్రా సంస్కరణల్ని పరిశ్రమలకు అనుకూలంగా మార్చామన్నారు. దేశంలో ఎక్కడా లేనట్టుగా పారిశ్రామిక ప్రోత్సాహకాలకు ఎస్క్రో ఖాతాను ఆంధ్రప్రదేశ్ నిర్వహిస్తుందన్న చంద్రబాబు, దీనికి ప్రభుత్వ హామీ కూడా ఉంటుందని ప్రకటించారు. వచ్చే ఏడాది కూడా పెట్టబడుల సదస్సుకు మీరంతా హాజరు కావాలని ఆహ్వానం పలుకుతున్నానన్నారు. ఆంధ్రప్రదేశ్?లో తరచూ పర్యటించాలని పారిశ్రామిక వేత్తలందరినీ కోరారు. భాగస్వామ్య సదస్సుకు హాజరైన అతిథులకు ముఖ్యమంత్రి జ్ఞాపికలు అందించారు.

**వివిధ సంస్థలతో ఎంఓయూ కుదుర్చుకున్న ప్రభుత్వం**

అంతకుముందు సెంటర్ ఫర్ ఎనర్జీ, సైబర్ రెజిలియన్స్ కేంద్రం ఏర్పాటుకు సీఎం చంద్రబాబు సమక్షంలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం-ఏపీ ప్రభుత్వం ఎంఓయూ కుదుర్చుకున్నాయి. ఎనర్జీ సైబర్ రెజిలియన్స్ సెంటర్ ఎంఓయూ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేశ్, గొట్టిపాటి రవికుమార్, ఫ్రాంటియర్ టెక్నాలజీస్ ఎండీ జెరెమీ జర్గెన్స్, సీఎస్ కె.విజయానంద్ పాల్గొన్నారు. ఏపీలో 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అతితక్కువ వ్యయంతో విద్యుత్ ఉత్పత్తి సాధించి సరఫరా చేయాలనేది కూటమీ ప్రభుత్వ ఆలోచన అని స్పష్టం చేశారు. ఇంధన రంగంలో అవసరమైన సైబర్ రక్షణ వ్యవస్థలను కూడా తయారు చేసుకోవాలని గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ సంస్కరణలు చేసి వినియోగాన్ని పెంచగలిగామని తెలిపారు. ఏఐ లాంటి టెక్నాలజీ వినియోగం ద్వారా విద్యుత్ పంపిణీ నష్టాలు, సరఫరా వ్యయం తగ్గించాలని సీఎం చంద్రబాబు కోరారు.

**తక్కువ వ్యయంతో నాణ్యమైన విద్యుత్**

6 గిగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్ విశాఖకు తీసుకురావాలనే ఆలోచన సాకారం అయ్యిందని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. తక్కువ వ్యయంతో నాణ్యమైన విద్యుత్ తయారు చేయటం కూడా ముఖ్యమైన అంశమని అభిప్రాయపడ్డారు. అధిక ధరలకు విద్యుత్ ఉత్పత్తి చేసి డేటా సెంటర్లకు సరఫరా చేస్తే వ్యయం కాబట్టి ఆధునిక టెక్నాలజీలపై ఆలోచన చేశారని గుర్తుచేశారు. సెంటర్ ఫర్ ఎనర్జీ అండ్ సైబర్ రెజిలియన్స్ సెంటర్ అనేది విద్యుత్ వ్యవస్థల రక్షణకు పని చేస్తుందని లోకేశ్ వివరించారు. ఏపీ అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములు కావాలని పారిశ్రామికవేత్తలను కోరారు.

ఈ కేంద్రం కేవలం టెక్నాలజీ కోసం మాత్రమే కాదు, ఇంధన వ్యవస్థల రక్షణ కోసం ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. విద్యుత్ వ్యవస్థల సెక్యూరిటీ చాలా ముఖ్యమని తెలిపారు.

**కోర్డెలియా క్రూయిజెస్ ప్రతినిధులతో చంద్రబాబు భేటీ**

అలాగే సీఐఐ భాగస్వామ్య సదస్సు లో కోర్డెలియా క్రూయిజెస్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ తీర పర్యాటకాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యమని, ఇందుకు కోర్డెలియా క్రూయిజెస్ కలిసి రావాలని సీఎం కోరారు. బయో-ఫర్టిలైజర్, బయో-స్టిమ్యులెంట్ యూనిట్ల స్థాపనకు ఉన్న అవకాశాల పరిశీలించాలని ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్రంలోని లక్షలాది మంది రైతులకు మేలు చేకూరే విధంగా ఇఫ్కోతో కలిసి పనిచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు.

**అబుదాబి తరహాలో రాష్ట్రంలో ఏఐ యూనివర్సిటీ**

ఎల్జీ కెమ్ చీఫ్ సస్టైనబిలిటీ స్ట్రాటజీ ఆఫీసర్ యున్జోకోతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. రాష్ట్రంలోని కాకినాడ, మూలపేటల్లో నాఫ్తా క్రాకర్ కాంప్లెక్స్, పాలిమర్స్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ నెలకొల్పేందుకు ముందుకు రావాలని ఎల్జీ కెమ్ సంస్థకు సీఎం ప్రతిపాదన చేశారు. డేటా సెంటర్, ఏఐ, క్వాంటమ్ ఇలా అన్ని రంగాల్లో ఏపీ ముందుకెళ్తోందని చెప్పారు. అబుదాబి తరహాలో రాష్ట్రంలో ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నామని, ఇందులో భాగస్వామి కావాలని సీఎం యున్జోకోను కోరారు.

**రాష్ట్రంలో ఆధునిక పర్యాటక రంగ అభివృద్ధి**

గ్లోబల్ హాస్పిటాలిటీ రంగంలో ప్రముఖ సంస్థ అట్మాస్ఫియర్ కోర్ కంపెనీ ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. ఆ సంస్థ దక్షిణాసియా ఎండీ సౌవాగ్య మొహాపాత్ర, గ్రూప్ ఎండీ సలీల్ పాణిగ్రాహితో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. ఈ మూడు ప్రాజెక్టులు వచ్చే మూడు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని అట్మాస్ఫియర్ కోర్ సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. గండికోటలో అడ్వంచర్ రిసార్ట్స్, అరకు-అనంతగిరిలో హిల్ రిసార్ట్స్ ఏర్పాటుకు ఆలోచన చేయాలని సూచించారు. బొబ్బిలి-విజయనగరం ప్యాలెస్‌లను పరిశీలించి వాటిని పర్యాటకంగా ఎలా అభివృద్ధి చేయవచ్చనే దానిపై సూచనలివ్వాలని కోరారు. రిషికొండలో వరల్డ్ క్లాస్ రిసార్ట్స్ నిర్మించేందుకు అట్మాస్ఫియర్ కోర్ ప్రతినిధులు ఆసక్తి కనబరిచారని చంద్రబాబు తెలిపారు. ఈ సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్, టూరిజం కార్పోరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, టూరిజం శాఖ ఉన్నతాధికారులు అజేయ్ జైన్, ఆమ్రపాలిలు పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి బృందం

### ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌కు శుభాకాంక్షలు

**టి మీడియా, నవంబర్ 15,ఢిల్లీ బ్యూరో:**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన వేళ సీఎం రేవంత్ రెడ్డి సహా, కీలక నేతలు ఢిల్లీ వెళ్లి ఆ పార్టీ అధిష్ఠానాన్ని కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్? గాంధీని కలిసి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం గురించి వివరించారు. ఇంతటి ఘనవిజయానికి కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరినీ రాహుల్ అభినందించారు. అటు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కూడా సీఎం రేవంత్ రెడ్డి బృందం కలిసింది.

**అభినందించిన రాహుల్ గాంధీ**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందంతో పాటు ఢిల్లీ వెళ్లిన జూబ్లీహిల్స్? ఎమ్మెల్యే నవీన్ ?యాదవ్? రాహుల్? గాంధీని మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా ఎమ్మెల్యేగా ఎన్నికైన నవీన్‌ను రాహుల్‌కు రేవంత్ రెడ్డి పరిచయం చేశారు. ఉపఎన్నికలో పార్టీ విజయంపై

మిగతా 3లో..

# శివునికి కాంట్రాక్టర్ల శఠగోపం

- బకా (సురుల) యిదారుల వలలో హరిహరులు
- వసూళ్లపై దృష్టి పెట్టని ఆలయ అధికారులు

**టి మీడియా, నవంబర్ 15,పాలకుర్తి:**

జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ చండిక సమేత సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం. గత కొన్ని సంవత్సరాలుగా ఆలయంలో కాంట్రాక్టర్లు టెండర్లు దక్కించుకొని తిరిగి డబ్బులు చెల్లించకుండా తప్పించుకొని తిరుగుతున్నారు. మళ్ళీ వారే మరికొందరితో కొబ్బరికాయలు, పూజా సామాగ్రి, తలనీలాలు, కొబ్బరి ముక్కలు సేకరించడం వంటి సంబంధించిన వాటికీ వేలం పాటల్లో బినామీ పేర్లతో టెండర్లు వేసి దర్జాగా షాపులు తెరుస్తున్న అధికారుల కంటికి కనపడకపోవడం విడ్డూరంగా ఉంది.

2008 సంవత్సరం నుండి 2023 వరకు వివిధ టెండర్లు తగ్గించుకున్న కాంట్రాక్టర్లు రూ 50 లక్షలకు పైగా ఎగ్గొట్టారు. గత సంవత్సరం టెండర్ దాకాలు చేసిన కాంట్రాక్టర్ కూడా రూ 2 లక్షలకు పైగా బకాయి ఉన్నట్లు తెలుస్తుంది.

**శఠగోపం పెట్టిన కాంట్రాక్టర్లు**



1) తాటిచెట్టి ఉపేందర్ - 1.70 లక్షలు
2) కాశి ఓంకార్ - 1.25 లక్షలు
3) పొన్నం రణధీర్ - 1.30 లక్షలు
4) చిదురాల శంకర్ - 36 వేలు
5) జీడి సోమేశ్వర్ - 25 వేలు
6) కత్తి దస్తగిరి - 80వేలు
7) పేర బోయిన పెంటయ్య- 4.67లక్షలు
8) పుట్ట ఉమా - 6.06లక్షలు
9) దాసరి నర్సయ్య - 9.80లక్షలు
10) ఇల్లందుల హరీష్ - 10.85లక్షలు
11) గోనెల మురళి - 5.26లక్షలు
12) శ్రీపాద సదం రాములు - 1 లక్ష
13) తాళ్ల సోమనారాయణ-1.80లక్షలు
14) తాళ్ల అంజమ్మ - 1.45లక్షలు
15) పెనుగొండ ఆంజనేయులు- 4.11లక్షలు
16) నల్ల సుజాత 40 వేలు17) మున్నూరు రామ్మూర్తి - 1.06లక్షలు18) వీర దుర్గ వరప్రసాద్ 1.36లక్షలు19) కుక్కల వేమన్న 1.58లక్షలుదేవస్థానానికి బకాయి ఉన్నారు.

ఆలయంలో నిర్వహించే టెండర్లకు బకాయిలు ఉంటూ, మళ్లీ బినామీ దారులతో టెండర్లు వేయించి.. బకాయిదారులే షాపులు దర్జాగా నిర్వహిస్తున్నారు. అయినా ఆలయ అధికారులు మాత్రం పట్టించుకోరు. ఆలయంలో జరిగిన టెండర్ కు ప్రభుత్వ నిబంధన ప్రకారం దాఖలు కాలేదని ముచ్చటగా మూడోసారి వాయిదా వేశారు. ఆలయ అధికారులు ఎన్నిసార్లు టెండర్ వాయిదా వేసిన షరా మామూలుగానే పరిస్థితి ఉంటుంది. ఆలయ అధికారులకు అంత తెలిసిన చూసి చూడనట్లు వ్యవహరించడం విమర్శలకు తావిస్తోంది. ఈనెల 19న గత సంవత్సరం టెండర్ పూర్తవుతున్న, మళ్లీ ఎప్పుడు నిర్వహిస్తారో తెలియడం లేదు. ఎవరికి మేలు చేయడానికి అధికారులు వ్యవహరిస్తున్నారనేది ప్రశ్న టెండర్ దాఖలకు కాంట్రాక్టర్లు ఎవరు ముందుకు రావడం లేదనే నెపంతో మళ్లీ బకాయిదారులకే ఆలయ అధికారులు అంటగడుతూ కొత్త సంస్కృతికి తెరలేపుతున్నారు. ఇప్పటికైనా ఆలయ అధికారులు బాకాయిదారులకు నోటీసులు పంపించి.. డబ్బులు చెల్లించినట్లయితే వారిపై కేసులు నమోదు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### బకాయిదారులను వదిలిపెట్టే ప్రసక్తే లేదు...

**దేవస్థానం ఈవో భాగం లక్ష్మి ప్రసన్న...**



గౌరవ జిల్లా కలెక్టర్, ఉన్నత అధికారుల ఆదేశాలను అనుసరిస్తూ... పాలకుర్తి సోమేశ్వరాలయంలో కాంట్రాక్టర్లు బకాయిలు ఉన్న వారికి నోటీసులు ఇచ్చి, వారినుండి పూర్తి బకాయిలు వసూలు చేస్తామని దేవస్థానం ఈఓ భాగం లక్ష్మీప్రసన్న తెలిపారు. దేవాలయంలో అన్ని నిబంధన ప్రకారమే జరుగుతున్నాయని, బకాయిదారులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ మౌఖిక ఆదేశాల మేరకు మరొక్కసారి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేయిస్తామన్నారు. కేసు నమోదు అయ్యాక కోర్టు ద్వారానైనా బకాయిలు వసూలు చేస్తామని, ఇందులో ఎలాంటి అపోహలకు తావులేదని చెప్పారు.




## ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు

- శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి

**టి మీడియా, నవంబర్ 15, వనపర్తి:**

వరి ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామంలో మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వరి ధాన్యం కొనుగోలు కేంద్రం నుంచి రైతుల ధాన్యాన్ని లారీల లోకి ఎత్తిన తర్వాత రైతులకు ఎలాంటి సంబంధం ఉండదని ఏం సమస్యలున్నా కొనుగోలు కేంద్రంలోనే పరిష్కరించి ధాన్యాన్ని తీసుకోవాలని మిల్లర్లతో రైతులకు ఎలాంటి సంబంధం లేదని ఎమ్మెల్యే చెప్పారు. కొనుగోలు కేంద్రాలలో అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత నిర్వాహకులదేనని ఆయన అన్నారు.మిల్లర్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు కొనసాగించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.

## రాజీ మార్గంతో కేసులు పరిష్కారం

- జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్

**టీ మీడియా ,నవంబర్ 15,సుల్తానాబాద్:**




లోక్ అదాలత్ లో రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవచ్చునని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో శనివారం జడ్జి దుర్గం గణేశ్ స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు సమ న్యాయం జరుగుతుందని, ఇరు పక్షాల అంగీకారంతో కేసులను పరిష్కరించుకోవచ్చని అన్నారు. స్పెషల్ లోక్ అదాలత్ లో పలు క్రిమినల్ కేసులు, కుటుంబ వివాదాలు, భూమి తగాదాలు, ప్రమాదాలు, చెక్ బౌన్స్ కేసులకు సంబంధించి (54) కేసులు పరిష్కరించారని కోర్టు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, ఏపీపీ శ్యాం ప్రసాద్ రావు, ఏజీపీ దూడం ఆంజనేయులు, లోక్ అదాలత్ సభ్యులు మాదూరి ఆంజనేయులు, చీకటి సంతోష్ కుమార్, న్యాయవాదులు ఆలూరి శ్రీనివాస రావు, వొద్నాల రవీందర్, ఆకారపు సరోత్తం రెడ్డి, అవునూరి సత్యనారాయణ, జోగుల రమేష్, సామల రాజేంద్ర ప్రసాద్, వేముల స్నేహ, మదూరి పృథ్వీ, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## టీటీడీ మాజీ ఏవీఎస్‌వో సతీష్‌కుమార్‌ది హత్యే..


**టి మీడియా, నవంబర్ 15, తిరుమల :**

తిరుమల పరకామణి కేసులో కీలకంగా ఉన్న టీటీడీ మాజీ (అసిస్టెంట్ విజిలెన్స్ సెక్యూరిటీ ఆఫీసర్) సతీష్‌కుమార్ అనుమానాస్పద స్థితిలో మృతిచెందారు. అనంతపురం జిల్లా తాడిపత్రి సమీపంలోని కోమలి రైల్వే ట్రాక్‌పై విగతజీవిగా పడి ఉన్నారు. తిరుమల పరకామణిలో సీనియర్ అసిస్టెంట్ రవికుమార్ చోరీ చేస్తుండగా విజిలెన్స్ విభాగంలో పనిచేస్తున్న సతీష్‌కుమార్ పట్టుకున్నారు. 2023 ఏప్రిల్‌లో రవికుమార్‌పై సతీష్‌కుమార్ ఫిర్యాదు చేయగా.. అదే ఏడాది మే 30న ఆయనపై విజిలెన్స్ అధికారులు ఛార్జ్‌షీట్ ఫైల్ చేశారు. ఆ తర్వాత పరిణామాలతో ఈ కేసును సతీష్‌కుమార్ విత్‌డ్రా చేసుకున్నారు. కూటమి సర్కారు వచ్చాక పరకామణి వ్యవహారం మళ్లీ వెలుగులోకి వచ్చింది. దీంతోపాటు.. కొందరు కోర్టును ఆశ్రయించడంతో సీఐడీ డీజీ రవిశంకర్ అయ్యన్నార్ బృందం ప్రస్తుతం దర్యాప్తు చేస్తోంది. అయితే.. దర్యాప్తు కీలక దశకు చేరిన సమయంలో సతీష్‌కుమార్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం కలకలం సృష్టిస్తోంది. పరకామణిలో డాలర్ల చోరీ కేసులో తిరుపతిలో సీఐడీ ఎదుట విచారణకు హాజరయ్యేందుకు రైలులో బయలుదేరిన ఆయన శవమై తేలడం సంచలనంగా మారింది. ప్రస్తుతం గుంతకల్లు రైల్వేలో సీఐగా ఉన్న సతీష్‌కుమార్ ఈ నెల 6న సీఐడీ ఎదుట విచారణకు హాజరయ్యారు. శుక్రవారం మళ్లీ విచారణకు హాజరయ్యేందుకు గురువారం అర్ధరాత్రి గుంతకల్లు నుంచి తిరుపతికి రైలులో బయలుదేరారు. ఈ క్రమంలోనే.. తాడిపత్రి మండలం కోమలి రైల్వేస్టేషన్ సమీపంలో శుక్రవారం ఉదయం విగతజీవిగా కనిపించారు. అయితే.. టీటీడీ మాజీ ఏవీఎస్‌వో సతీష్‌కుమార్ మృతిని హత్యగా నిర్ధారిస్తూ అనంతపురం గుత్తి జీఆర్‌పీ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పరకామణి కేసులోని ప్రత్యర్థులే హత్య చేశారని.. సతీష్‌కుమార్ సోదరుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రాథమికంగా హత్యగా నిర్ధారించిన పోలీసులు.. హత్య కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఇక.. సతీష్‌కుమార్ మృతిపై టీటీడీ బోర్డు సభ్యులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సతీష్‌కుమార్ మృతిలో కుట్ర ఉందన్నారు టీటీడీ బోర్డు సభ్యుడు %మీా% రాజు. పరకామణి కేసులో సతీష్‌కుమార్ సాక్ష్యం కీలకం కావడంతో ఆయన మృతిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.సతీష్‌కుమార్ మృతిపై అనుమానాలు ఉన్నాయన్నారు టీటీడీ బోర్డు మరో సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి. సతీష్‌కుమార్‌ది హత్యా?, ఆత్మహత్యా? అనే కోణంలో ఎంక్వైరీ జరగాలన్నారు. బైట్.. భానుప్రకాష్‌రెడ్డి, టీటీడీబోర్డుసభ్యుడుసతీష్‌కుమార్ ఆత్మహత్య వెనుక పెద్ద కుట్ర ఉందన్నారు వైసీపీ నేత భూమన కరుణాకర్‌రెడ్డి. సతీష్‌కుమార్‌ది ముమ్మాటికి ప్రభుత్వహత్యే అన్నారు. సతీష్ మృతిపై సీబీఐ విచారణ జరపాలన్నారు.ఇదిలావుంటే%ౌా% సతీష్‌కుమార్ కింద పడ్డ ప్రాంతం నుంచి సుమారు 70 మీటర్ల దూరంలో ఆయన మృతదేహం ఉండడంతో అసలేం జరిగిందనే దానిపై పోలీసులు ఫోకస్ పెట్టారు. అన్ని కోణాల్లోనూ దర్యాప్తు ముమ్మరం చేశారు.




## బెట్టింగ్ యాప్ కేసు ...సినీ నటుడు రానా

**టి మీడియా, నవంబర్ 15,హైదరాబాద్‌బ్యూరో :**




సినీ నటుడు రానా దగ్గుబాటి హైదరాబాద్‌లోని సీఐడీ కార్యాలయంలో సిట్ విచారణకు హాజరయ్యారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ చేస్తోంది. ఇంతకు ముందే సీఐడీ సిట్ విచారణకు యాంకర్ విష్ణుప్రియ సైతం హాజరయ్యారు. బెట్టింగ్ యాప్ ప్రచారానికి సంబంధించి విష్ణుప్రియను సిట్ అధికారులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే పలువురు సెలబ్రెటీలను సిట్ అధికారులు విచారణ చేశారు. ఇటీవల విజయ్‌దేవరకొండ, ప్రకాశ్‌రాజ్‌ను సిట్ ప్రశ్నించిన సంగతి తెలిసింద.

## 17 నుంచి పత్తి తీసుకొని రావద్దు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**టీ మీడియా ,నవంబర్ 15,పెద్దపల్లిబ్యూరో :**



నవంబర్ 17 నుంచి జిల్లాలోని మార్కెట్ యార్డులు, సీసీఐ, ప్రైవేట్ కేంద్రాలకు పత్తి తీసుకొని రావద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రైతాంగానికి విజ్ఞప్తి చేస్తూ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. భారత పత్తి సంస్థ పత్తి జిన్నింగ్ మిల్లుల విషయంలో విధించిన నిబంధనలు సడలించే వరకు నవంబర్ 17 నుండి రాష్ట్ర వ్యాప్తంగా సిసిఐ కొనుగోలు, ప్రైవేటు కొనుగోలు పూర్తిగా నిలుపుదల చేస్తున్నట్లు జిన్నింగ్ మిల్లు యాజమాన్యం తెలిపారు. ఈ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు రైతులు మార్కెట్ కు గాని లేదా జిన్నింగ్ మిల్ వద్దకు పత్తి తీసుకొని రావద్దని అన్నారు. ఆ సీసీఐకు పత్తి అమ్ముకునే రైతులు తమ యొక్క స్లాట్ బుకింగ్ అయినా కూడా పత్తి తీసుకు రావద్దని తెలిపారు. కొనుగోళ్ల విషయంలో తదుపరి ఆదేశాలు వచ్చేవరకు రైతులు పత్తిని అమ్మకానికి తీసుకొని రావద్దని కలెక్టర్ స్పష్టం చేశారు.



## సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..

- ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**టీ మీడియా ,నవంబర్ 15,రాజన్న సిరిసిల్ల:**

పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేములవాడ పట్టణ పరిధిలోని అర్హులైన 19 మంది లబ్ధిదారులకు 07 లక్షల విలువ గల, రూరల్ మండల పరిధిలో అర్హులైన 10 మంది లబ్ధిదారులకు 03 లక్షల 48 వేల విలువ గల, అర్బన్ మండల పరిధిలో 6 లక్షల విలువ గల 16 ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అందులో భాగంగా మహిళ ప్రజలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 సిలిండర్, రుణమాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.

మన ప్రాంతంలో వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా, ఎల్ఓసి ల ద్వారా ఇప్పటి వరకు 20 కోట్లపై చిలుకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. పేదలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గత ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 10 సంవత్సరాలలో 400 కోట్లు పంపిణీ చేస్తే ప్రజా ప్రభుత్వ ఏర్పడిన నాటినుండి నేటి వరకు 800 కోట్ల మేర లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్, అర్బన్ మండల అధ్యక్షులు పిల్లి కనకయ్య రూరల్ మండల అధ్యక్షులు వకులాభరణం శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

- హాజరైన ఎమ్మెల్యే దంపతులు

**టీ మీడియా ,నవంబర్ 15, చిన్న చింతకుంట:**



మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కౌకుంట్ల మండలం తిరుమలపూర్ గ్రామంలో వడ్ల మంగమ్మ గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జియంఆర్ దంపతులు. సొంతింటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి, ఎమ్మెల్యే జియంఆర్ రుణపడి ఉంటామని తెలియజేసిన వడ్ల మంగమ్మ కుటుంబ సభ్యులు. కొత్త ఇల్లు (ఇందిరమ్మ ఇంటి) గృహ ప్రవేశ కార్యక్రమంలో సతీసమేతంగా పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ .పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యమని అన్నారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో మోసం చేసిందన్నారు.గత ప్రభుత్వంలో తిరుమలపూర్ గ్రామంలో ఒక డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా ఇవ్వలేదన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఈ సంవత్సరం నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేసిందని, ఏప్రిల్ నెలలో రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, ఇల్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులైన వడ్ల మంగమ్మ కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలను (బట్టలు) పెట్టిన ఎమ్మెల్యే జియంఆర్ దంపతులు.

## విద్యార్థులతో కలిసి పోరాటాలను ఉధృతం

**టీ మీడియా ,నవంబర్ 15, ఆత్మకూరు :**




ఆత్మకూరు పట్టణంలోని ఎస్సీ సాంఘిక సంక్షేమ హాస్టల్లో సందర్శించగా పలు సమస్యలు దృష్టికి వచ్చాయని, ముఖ్యంగా గత మూడు నెలలుగా విద్యార్థులకు చెల్లించాల్సిన కాస్మెటిక్ చార్జీలు చెల్లించలేదని దానివల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆ హాస్టల్లో పెర్మనెంట్ వార్డెన్ లేకపోవడం విచారకరమన్నారు . మదనాపురం హాస్టల్ వార్డెన్ ఈ హాస్టల్కు ఇంచార్జిగా రెండు మూడు రోజుల ఒకసారి వచ్చి వెళ్తున్నారని విద్యార్థులు చెప్పారు.ముఖ్యంగా హాస్టల్లో రెగ్యులర్ వంట మనుషులను కూడా నియమించకపోవడం ఏంటని ఆయన ప్రశ్నించారు. రెగ్యులర్ వాళ్లు లేకపోవడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందట్లేదని పిల్లలు పలు సమస్యలను చెప్పడం జరిగిందని ఆయన అన్నారు ఈ విషయాన్ని తొందరగా పరిష్కరించి విద్యార్థులకు సమస్యలు తీర్చాలని ప్రభుత్వ ఉన్నది ఉన్నతాధికారులను కోరుచున్నామని పరిష్కరించని ఎడల ఏఐవైఎఫ్ సమస్యను పరిష్కరించుటలో అన్ని హాస్టల్లో నీ విద్యార్థులను సమీకరించి పోరాటాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## నమ్మకాన్ని గెలుచుకునే విధంగా విధి నిర్వహణ

- ఎస్పి రావుల గిరిధర్

**టీ మీడియా, నవంబర్ 15 ,ఆత్మకూరు :**



వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో గల సిఐ కార్యాలయంలో వార్షిక తనిఖీలలో భాగంగా ఆత్మకూరు సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.పోలీసుల సేవల ప్రమాణాన్ని పెంచడమే పోలీసు లక్ష్యంమని,సర్కిల్ కార్యాలయ పనితీరు, రికార్డులు, భద్రతా ప్రమాణాలపై సమగ్ర సమీక్ష కు వచ్చామన్నారు. రాత్రి సమయాలలో మరింత పటిష్టంగా గస్తీ నిర్వహిస్తూ నేరాల నియంత్రణ చేయాలని,రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా ఉండాలని నేరాల అదుపులకు పటిష్టమైన చర్యలు చేపడుతూ గస్తీ పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు.ముందుగా వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు పూల బొకే అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి పరిసరాలను పరిశీలించారు. సర్కిల్ కార్యాలయం పరిధిలో ఎక్కువగా ఎలాంటి నేరాలు జరుగుతున్నాయని, ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు వివరాలు, నేరస్థుల ప్రస్తుత పరిస్థితులు ఏవిధంగా ఉన్నవి తదితర వివరాలను పెండింగ్ లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను ఆత్మకూరు సీఐ, శివకుమార్ ని అడిగి తెలుసుకున్నారు.పోలీసులపై నమ్మకం ఉంచే విధంగా ప్రతి అధికారి పనిచేయాలి.శుభ్రత, రికార్డులు, స్పందన సమయాలు, ప్రజా సేవలో వినయశీలత ప్రతి పోలీసు అధికారి ప్రధాన ధ్యేయం కావాలి. వనపర్తి జిల్లా ప్రజల భద్రత కోసం మా యంత్రాంగం ఎప్పుడూ సజ్జంగా ఉంటుంది పోలీసు శాఖ శక్తి మా క్రమశిక్షణలో, సేవా నిబద్ధతలో ఉంటుంది. వార్షిక తనిఖీలు ఒక బాధ్యత పరిశీలన మాత్రమే కాదు ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే మార్గం. ప్రతి పోలీసు అధికారి ప్రజల భద్రత, న్యాయం, విశ్వాసం అనే మూడు ముఖ్య లక్ష్యాలను ఎప్పటికప్పుడు గుర్తు పెట్టుకుని పనిచేయాలి. పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయడం మనమందరి బాధ్యత. వనపర్తి జిల్లా ప్రజల భద్రత, శాంతి, సౌకర్యం కోసం మా పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఎస్పీ గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, ఆత్మకూరు సీఐ, శివకుమార్, డిసిఆర్బి ఎస్సై, తిరుపతిరెడ్డి పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## 12 ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**టీ మీడియా ,నవంబర్ 15,సుల్తానాబాద్:**



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం గట్టేపల్లి మానేరు వాగు నుండి అక్రమంగా తరలిస్తున్న12 ఇసుక ట్రాక్టర్లను శనివారం ఉదయం రెవిన్యూ అధికారులు, పోలీసులు పట్టుకున్నారు. గత కొంతకాలం నుండి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలతో పాటు పలు గృహ నిర్మాణాలకు ఈ ప్రాంతంలోని మానేరు వాగుల నుండి ఇసుక ఉచితంగా ట్రాక్టర్ల ద్వారా రవాణా చేసేందుకు అనుమతి ఉంది. ఉదయం ఎనిమిది గంటల తర్వాత మానేరు వాగులోకి ఇసుక ట్రాక్టర్లు వెళ్లి రవాణా చేయవలసి ఉంటుంది.సాయంత్రం ఐదు లోపు ఇసుక రవాణా పూర్తి చేయాల్సి ఉంటుంది. కానీ నిబంధనలకు వ్యతిరేకంగా తెల్లవారుజామున ఇసుక ట్రాక్టర్లు మానేరు వాగులకు పోయి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారు. అక్రమంగా తరలిస్తున్న ఇసుకను కొంతమంది కొన్నిచోట్ల డంపులుగా ఏర్పాటు చేసుకుంటున్నారు. తర్వాత అధిక ధరలకు ఇతర ప్రాంతాలకు అక్రమ రవాణా చేయటం జరుగుతుంది. అక్రమ ఇసుక రవాణాను అడ్డుకునేందుకుగాను పై అధికారుల ఆదేశానుసారం అక్రమంగా తరలి వెళ్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకోవడం జరుగుతుందని రెవెన్యూ అధికారులు తెలిపారు. పట్టుకున్న ట్రాక్టర్లను తహసిల్దార్ కార్యాలయానికి తరలించారు. ఇప్పటి నుండి అక్రమ ఇసుక రవాణా జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆర్ఐ వినోద్ పేర్కొన్నారు.



## ఎమ్మెల్యే వినోద్రాజీనామా చేయాలి

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి

**టీ మీడియా ,నవంబర్ 15,బెల్లంపల్లి :**

డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులో అవినీతి జరుగుతున్నదని, మూడు లక్షలిస్తే ఇండ్లు ఇస్తామని బేరాలు చేస్తున్న బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ రాజీనామా చేయాలనీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్య య్యల ఏమాజి డిమాండ్ చేశారు. శనివారం బెల్లంపల్లిలోని బీజేపీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... ఇండ్లు లేని నిరుపేదలకు ఇవ్వాల్సిన డబుల్ బెడ్రూమ్ లను ఎమ్మెల్యే గడ్డం వినోద్, ఆయన అనుచరులు అమ్ముకోవడం సిగ్గు చేటన్నారు. కాంగ్రెస్ నాయకులే స్వయంగా డబ్బులు డిమాండ్ చేస్తున్న ఆడియోలు బయటకు వచ్చాయన్నారు. ఇంత నిర్లజ్జగా ఎమ్మెల్యే వినోద్, కాంగ్రెస్ నాయకులు వ్యవహరించడం అంత సిగ్గుమాలినపని మరొకటి లేదన్నారు. ఎమ్మెల్యే వినోద్ కు పదవిలో కొనసాగే నైతిక హక్కు లేదన్నారు. పార్టీ పదవులను సైతం అమ్ముకుంటున్నారని,ఇందులో ఉన్నత స్థాయి నాయకులకు సైతం వాటాలు పోతున్నాయని ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్లలో పక్కా అవినీతి జరుగుతున్నదని స్పష్టం చేశారు. యాభై వేలు ఇస్తేనే ప్రొసీడింగ్స్ ఇస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు, వారి బంధువులకు మాత్రమే ఇండ్లు మంజూరు చేస్తున్నారని విమర్శించారు.బెల్లంపల్లి మున్సిపాలిటీలో రోడ్డు వెడల్పు పేరుతో చిన్న వ్యాపారుల పొట్ట కొడుతున్నారని విమర్శించారు. అవసరం లేకున్నా దుకాణాలను తొలగిస్తామని బెదిరించి డబ్బులు డిమాండ్ చేస్తున్నారనన్నారు.ఎమ్మెల్యే వినోద్, ఆయన పీ ఏ లు, కాంగ్రెస్ నాయకులు, కొంత మంది అధికారులు కుమ్మక్కై ఈ అక్రమాలకు పాల్పడుతున్నారని తీవ్రంగా విమర్శించారు. ఎమ్మెల్యే వినోద్ కు సమస్యలు చెప్తామంటే ఆయన హైద్రాబాద్ లోనే ఉంటున్నారని, ప్రజలకు అందుబాటులో ఉండడం లేదన్నారు. ఈ అవినీతి వ్యవహారంలో జిల్లా కలెక్టర్ వెంటనే విచారణ చేపట్టాలని, అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు లక్కీ డ్రా పద్ధతిలో కేటాయించాలన్నారు.

# తామింతే..వారంతే

- అక్రమార్కులకు యంత్రాంగం వంత
- మామూళ్ళు ఇస్తూ యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు
- బిల్డర్ల కనుసన్నల్లో అధికారగణం
- బల్దియాపై తీవ్రస్థాయిలో ప్రజల ఆరోపణలు
- జిల్లా అధికారులు కదిలివస్తేనే చర్యలుంటాయా ?



**టీ మీడియా , నవంబర్ 15, సంగారెడ్డి**

కింది స్థాయి సిబ్బంది చేతివాటం, అధికారుల పర్యవేక్షణ లేని కారణంగా అక్రమ నిర్మాణదారులు స్పీడు పెంచారు. కొంత మంది నిర్మాణదారులు మున్సిపాలిటీ నుంచి భవణాల నిర్మాణం కోసం జీ ప్లస్ 2 పర్మిషన్ తీసుకొని ఐదారు అంతస్తుల వరకు నిర్మాణాలు జరుపుతున్నారు. మరికొంత మంది నిర్మాణదారులు అప్పట్లో ఉన్న ప్రజా ప్రతినిధుల కనుసన్నుల్లో ఉండి మున్సిపాలిటీ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే నిర్మా ణాలను చేపడుతున్నారు.

దీంతో మున్సిపాలిటీకి చెందిన కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారులు, మున్సిపాలిటీ అధికారుల పనితీరు ఎలా ఉందో అర్ధమవుతుందని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇంద్రేశం మున్సిపాలిటీలోని అన్ని ప్రాంతా లలో అక్రమ నిర్మాణాల జోరు కొనసాగుతుంది. మున్సిపాలిటీ పరిధిలోని పీఎన్ఆర్, పార్వతీపురం, నవ్య వెంచర్ ప్రాంతంలో, అలాగే ఇంద్రేశం ప్రధాన రహదారికి ఇరువైపు లా ఈ అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి.

అక్రమ నిర్మాణాల కారణంగా భవిష్యత్లో మౌలిక వసతుల కల్పనలో మున్సిపాలిటీకి ఇబ్బందులు ఏర్పడే పరిస్థితి ఉన్నా అధికారులు ఎందుకు ఈ అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడం లేదని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పత్రికల్లో కథనాలు వచ్చినప్పుడు. ఫిర్యాదులు అందినప్పుడు తూతూ మంత్రంగా మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేస్తున్నారు తప్ప కఠినమైన చర్యలు తీసుకోవడం లేదు. ప్రజల దృష్టిలో నుంచి తప్పించుకునేందుకు కేవలం నోటీసుల పేరుతో హైడ్రామా చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. గతంలో ఈ మున్సిపాలిటీ గ్రామ పంచాయతీగా ఉన్నప్పుడు చాలా అక్రమ అనుమతులు జారీ చేయడమే కాకుండా ఇష్టారీతిగా భవన నిర్మాణాలు చేపట్టారు. తాజాగా మున్సి పాలిటీగా రూపాంతం చెందడంతో అక్రమార్కుల ఆగడాలకు అడ్డుకట్ట పడుతుందని భావించినప్పటికీ అక్రమ నిర్మాణాల జోరుమాత్రం పెరిగిపోతుంది.

**నిద్రావస్థలో అధికారులు.....**

మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాల జోరు కొనసాగుతున్నా నిమ్మకునీరత్తినట్లు మున్సిపల్ అధికారులు వ్యవహరిస్తున్నారు. అక్రమార్కులు యథేచ్ఛగా నిర్మాణాలు సాగిస్తున్నా ఆవైపు కన్నెత్తి కూడా చూడడం లేదనే విమర్శలున్నాయి. అంతేగాకుండా బల్దియా సిబ్బంది పనితీరుపై అక్రమార్కులు బహిరంగంగానే వ్యంగ్యంగా మాట్లాడడం గమనార్హం. తామింతే..వారంతే అన్న చందంగా వ్యవహారం కొనసాగుతోంది. చర్యల మాట దేవుడెరుగు మున్సిపల్ అధికారులను నిట్టనిలువునా బజారుపాలు చేస్తున్నారు. తనిఖీలు చేస్తే ఏమవుతుంది..వారిని ఎలా చూసుకోవాలో మాకు తెలు సు అంటూ బహిరంగంగానే మాట్లాడడం శోచనీయమని పలువురు విమర్శిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందిం చి ఇంద్రేశం మున్సిపాలిటీలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణలపై చర్యలు తీసుకోవాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు.

## ధాన్యం నగదు చెల్లింపులో వేగం

- ట్యాగ్ చేసిన మిల్లులకే తరలించాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**టీ మీడియా ,నవంబర్ 15,పాపన్నపేట :**

ధాన్యం నగదు చెల్లింపులో మరింత వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. శనివారం మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం, ఎల్లాపూర్ లోని పశువైద్యశాలను తహసిల్దార్ సతీష్ తో కలిసి పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఇప్పటివరకు వచ్చిన ధాన్యం ఎంత, అందులో ఎంత మేరకు కొనుగోలు చేసారు, ఇంకా తేమ శాతం రావాల్సిన ధాన్యం ఎంత ఉంది, కొనుగోలు పూర్తి అయిన ధాన్యం వివరాలు ఆన్లైన్ లో నమోదు చేసారా లేదా, అలాగే కొనుగోలు అయిన ధాన్యం ట్యాగ్ చేసిన మిల్లులకి తరలిస్తున్నారా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ ఖరీఫ్ సీజన్ కి సంబందించి ధాన్యం నగదు చెల్లింపులో మరింత వేగం పెంచి ముందుకు పోవాలని సూచించారు. గత సంవత్సరం ఇదే నెలలో 10,185 మంది రైతుల నుంచి 61,231.960 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ. 4.71 కోట్లు చెల్లించగా.. ప్రస్తుత సీజన్ కి ఇప్పటివరకు 27,252 మంది రైతుల నుండి 1,14,077.960 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ.102.84 కోట్ల చెల్లింపులు జరిగాయన్నారు. తేమ శాతం వచ్చి కొనుగోలుకి సిద్ధంగా ఉన్న ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరగాలన్నారు. అదే విధంగా కొనుగోలుకి సంబందించిన రిజిస్టర్లన్ని పక్కాగా నిర్వహించాలన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఆకుల శ్రీనివాస్, శ్రీకాంతప్ప, శ్రీను, ఆయా శాఖల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఆర్ఆర్ఆర్ బాధితుల అకౌంట్స్ లోకి డబ్బులు

- ఆర్డిఓ జయచంద్ర రెడ్డి..



**టీ మీడియా ,నవంబర్ 15,తూప్రాన్ :**

రాష్ట్ర ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వంతో కలిసి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రీజనల్ రింగ్ రోడ్ ఆర్ ఆర్ ఆర్ వాడుకలో ఉన్న గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవేకు సంబంధించిన భూసేకరణ పనులు చివరి దశకి చేరుకొని రైతుల అకౌంట్స్ లో డబ్బులు జమ చేయడం జరిగిందని ఇప్పటికే 178 మంది రైతుల ఖాతాలో 13 కోట్ల రూపాయలు జమ చేశామని ఆర్.డి.ఓ జయ చంద్రారెడ్డి అన్నారు.గ్రామాల వారిగా గుండ్రెడ్డిపల్లి గ్రామంలో 76, వెంకటయిపల్లిలో 88, దాతర్ పల్లి 2, కిష్టాపూర్ గ్రామంలో 1, వట్టూర్ గ్రామంలో 11 మంది రైతుల ఖాతాలో డబ్బులు జమ అయ్యాయి. మీ ఖాతాలో డబ్బులు పడని రైతులు ఆందోళ చెందాల్సిన అవసరం లేదని అతి త్వరలో తమ బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పుడు 2022 నాటి రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ మార్కెట్ ధరల ప్రకారం 2013 నాటి భూసేకరణ చట్టం ప్రకారం నిర్ణయించిన నష్ట పరిహార ధరకు డబ్బుల జమ వుతున్నాయని 1956 నాటి కేంద్ర రహదారుల చట్టం ప్రకారం భూ యజమానులకుర్పాటైన ధర నిర్ణయంపై ఆర్బిట్రేషన్ కోసం జిల్లా కలెక్టర్ కు దరఖాస్తులు అందించారు.

## డంపింగ్ యార్డ్‌ను తలపిస్తున్న పదవ వార్డు

- పట్టించుకోని అధికారులు



**టీ మీడియా ,నవంబర్ 15,శివ్వంపేట:**

మండల కేంద్రంలోని పదో వాడలో డ్రైనేజ్ సమస్య తీవ్రంగా ఉధృతమవుతోంది. పొరుగువారు డ్రైనేజ్ నీరు, చెత్తను అడ్డగోలుగా రోడ్డు పక్కకు వదిలేయడంతో ఆ ప్రాంతం పూర్తిగా కుంటలా మారిపోయిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దుర్వాసన, దోమలు, ఈగలు పెరిగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.స్థానికుల వివరాల ప్రకారం, మిషన్ భగీరథ ట్యాంక్ పక్కన, రోడ్డు ఒడ్డున పెద్ద ఎత్తున పడేసిన చెత్తతో ఆ ప్రదేశం డంపింగ్ యార్డ్‌లా మారిపోయింది. పలుమార్లు గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని, సెక్రటరీని సంప్రదించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల నివాసితులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలి వర్షాలతో నిల్వనిల్లు పెరిగి, ఇంటి గోడలకు కూడా నీరు తాకే స్థాయికి చేరిందని నివాసితులు తెలిపారు. దోమల పెరుగుదలతో మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల ప్రమాదం ఎక్కువైందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి అసలు ఉన్నారా ఉంటే “కనీసం ఇప్పటికైనా స్పందించాలి. మా సమస్యలకు పరిష్కారం చూపాలి” అని స్థానికులు కోరుతున్నారు.

## అక్రమ నిర్మాణాలను తొలగించిన అధికారులు



**టీ మీడియా, నవంబర్ 15, మేడ్చల్:**

దుండిగల్ మున్సిపల్ బౌరంపేట పరిధిలోగల గాయత్రి గార్డెన్ నందు అనుమతులు లేకుండా ఇల్లీగల్ గా చేస్తున్నటువంటి బస్సు పార్కింగ్ గుడిసెలను, హై కోర్టు ఆదేశాల ప్రకారం మున్సిపల్, పోలీసు శాఖ సంయుక్తంగా తొలగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్, సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్, ఎస్సై ఎస్సై రామ్మోహన్ రెడ్డి , రెవెన్యూ ఆఫీసర్ నగేష్ బాబు, మున్సిపల్ ఇంజనీర్ సురేందర్ నాయక్, మున్సిపల్ వార్డు ఆఫీసర్స్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## రాహుల్ గాంధీని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి బృందం

(మొదటిపేజీ తరువాయి..)

నేతలకు అభినందనలు తెలిపిన రాహుల్ నవీన్‌యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. జూబ్లీహిల్స్‌లో కష్టపడిన ప్రతిఒక్కరిని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల ఛైర్మన్లు కష్టపడిన విధానాన్ని రాహుల్?కు సీఎం రేవంత్ వివరించినట్లు తెలుస్తోంది.అనంతరం వారు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్? కుమార్? గౌడ్?, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జీ మీనాక్షి నటరాజన్?? తదితరులు పాల్గొన్నారు. ఈ భేటీలో రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చకు వచ్చినట్లుగా తెలుస్తోంది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో విజయానికి కష్టపడిన నాయకులను రాహుల్ గాంధీ అభినందించారు.

### నెక్స్ట్ టార్గెట్ స్థానిక ఎన్నికలు

జూబ్లీహిల్స్? ఉపఎన్నికల్లో ఘనవిజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ నెక్స్? టార్గెట్? స్థానిక సంస్థల ఎన్నికలపై పెట్టినట్లుగా తెలుస్తోంది. ఈ ఉత్సాహంతోనే రాబోయే స్థానిక ఎన్నికల్లో ముందుకు పోవాలని ఆ పార్టీ వ్యూహాలు రచిస్తోంది. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని పార్టీ శ్రేణులకు సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే సూచించిన విషయం విధితమే. జూబ్లీహిల్స్? ఉపఎన్నికలను అన్ని పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా భావించాయి.

### విజయం వెనుక రేవంత్ వ్యూహం

జూబ్లీహిల్స్?లో నవీన్ యాదవ్ ఘనవిజయం హస్తం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని చెప్పవచ్చు. ఊహించిన స్థాయిలో మెజారిటీ లభించడం పార్టీలోనూ చర్చనీయాంశమైంది. ఈ ఘనవిజయం వెనక సీఎం రేవంత్‌రెడ్డి వ్యూహాత్మక ప్రణాళిక ఎంతో పనిచేసిందనేది రాజకీయ విశ్లేషకుల మాట. ఆయన ఎత్తుగడలతోనే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని సొంతం చేసుకుంది.

### మైనార్టీల అసంతృప్తికి బ్రేక్

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో క్యాడర్ లేదనే వాస్తవాన్ని రేవంత్ రెడ్డి ముందే గ్రహించారు. అందుకు అనుగుణంగా పావులు కదిపారు. గతంలో పోటీ చేసిన అజారుద్దీన్?ను పోటీకి నిలిపినట్లయితే చెమటోడ్చాలన్న అంచనాకు ఆయన వచ్చారు. అజారుద్దీన్?ను బరిలోకి దింపితే మైనార్టీ ఓట్లు వచ్చినప్పటికీ బీజేపీ చీలిక తెస్తే ఇబ్బంది అవుతోందని ముందే గ్రహించారు. తదనుగుణంగానే అధిష్ఠానాన్ని ఒప్పించి ఆయన్ను ఎమ్మెల్సీగా నియమిస్తూ కేబినెట్?లో తీర్మానాన్ని చేశారు. కానీ గవర్నర్ ఆమోదం లభించకపోవటంతో మైనార్టీల్లో అసంతృప్తిని గ్రహించిన రేవంత్‌రెడ్డి పోలింగ్‌కు కొద్ది రోజుల ముందే అజారుద్దీన్‌కు మంత్రి పదవిని కట్టబెట్టారు.వ్యూహాత్మకంగా అభ్యర్థి ఎంపిక : అటు పార్టీ అభ్యర్థిగా యువకుడు, స్థానికంగా అంగ, అర్ధబలం పుష్కలంగా ఉన్న నవీన్ యాదవ్?ను ప్రకటించేలా కాంగ్రెస్ అధిష్ఠానాన్ని ఒప్పించి మెప్పించారు. మైనార్టీ ఓట్ల ప్రాధాన్యత, ఎంఐఎంకున్న పట్టును దృష్టిలో ఉంచుకుని నవీన్ యాదవ్‌ను అభ్యర్థిగా ప్రకటించారు. నవీన్ యాదవ్ రాజకీయ జీవితం ఎంఐఎంలోనే ప్రారంభమైంది. ఇలా అభ్యర్థి ఎంపికలో జాగ్రత్తపడిన రేవంత్ రెడ్డి ప్రచారంలోనూ తనదైన శైలి ప్రదర్శించారు.

## దత్తత కోసం అప్పగించవచ్చు

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**టీ మీడియా ,నవంబర్ 15,రాజన్నసిరిసిల్ల:**

పిల్లలను పెంచే స్థోమత లేనటువంటి తల్లితండ్రులు తమ పిల్లల్ని దత్తత కోసం అప్పగించవచ్చని జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. కొందరు తల్లితండ్రులు పిల్లలను రోడ్డు మీద వదిలేస్తున్నటువంటి సందర్భాలను మనం చూస్తున్నాం కాబట్టి ప్రభుత్వం ఇలాంటి పిల్లల కోసం ఒక చక్కని మార్గాన్ని తీసుకొచ్చిందని పేర్కొన్నారు. ప్రస్తుతం దత్తత కోసం చాలామంది ఎదురుచూస్తున్నారు కాబట్టి ఎవరికైనా పిల్లలు పెంచే శక్తి లేనట్లయితే వారు వద్దు అనుకున్నట్లయితే పిల్లలని ప్రభుత్వ శిశు సంరక్షణ కేంద్రాలకు అప్పగించాలని, వారిని చట్ట ప్రకారం దత్తతకు పంపిస్తామని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు. దత్తత అవగాహన మాసం సందర్భంగా ఈ విధానం ఆమె సమీక్ష సమావేశం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం నిర్వహించారు. దత్తత గురించి సూచనలు అందించడం జరిగింది. ఎవరికైనా అవాంఛత గర్భం వచ్చినట్లయితే లేదా పెంచే శక్తి లేకుండా ఉన్నట్లయితే వారిని చెట్ల పొదలలో అక్కడ ఇక్కడ పడవ వేయడానికి బదులుగా ప్రభుత్వ నిర్దేశిత ప్రదేశాల్లో సరెండర్ చేయాలని, లేదా ప్రభుత్వం నిర్దేశిత స్థలాల్లో లేదా బాలల సంక్షేమ సమితి సిడబ్ల్యుసి కి అప్పగించాలని సూచించారు. పిల్లలను అప్పగించినట్లయితే దేశంలో చాలామంది దత్తత కోసం ఎదురుచూస్తున్న తల్లిదండ్రులకు చట్టప్రకారం అందించడం జరుగుతుందని తెలిపారు. దీంతో ఆ పిల్లలకు మంచి జీవితాన్ని, వెలుగులు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ మాసం దత్తత అవగాహన మాసం కాబట్టి ఈ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం,జిల్లా బాలల హక్కుల అధికారి కవిత, ప్రొటెక్షన్ ఆఫీసర్ గగన్ పాల్గొన్నారు.



## గిరిజనుల సంక్షేమం, అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు

- కలెక్టర్ కుమార్ దీపక్

**టీ మీడియా ,నవంబర్ 15,హాజీపూర్:**

గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మండలం లోని పెద్దంపేట్ గ్రామపంచాయతీ పరిధిలోని కొలాంగూడ గ్రామంలో మండల ప్రభుత్వ ఉద్యోగులచే సేకరించిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమానికి హాజరై గిరిజన కుటుంబాలకు దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం చలి తీవ్రత మరింత అధికంగా ఉన్నందున, చలి ప్రభావిత ప్రాంతాలలో ప్రజల సంరక్షణ కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. హాజీపూర్ మండల ప్రభుత్వ ఉద్యోగులు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు.జిల్లాలో పివిటిజిలకు 200కు పైగా ఇండ్లు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇంటి స్థలం కలిగి ఉన్నవారికి ఇల్లు నిర్మించుకునేందుకు ఆర్థిక చేయూత అందించడంఈ జరుగుతుందన్నారు. గిరిజన పిల్లలు చదువుకునేందుకు పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులను హింసించిన వారిపై చర్యలు

- అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య




**టీ మీడియా ,నవంబర్ 15,వనపర్తి :**

వయో వృద్ధులను హింసించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య అన్నారు. వయో వృద్ధుల అంతర్జాతీయ దినోత్సవంలో భాగంగ శనివారం మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుండి బాలుర కళాశాల మైదానం వరకు వాకథాన్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో ముఖ్య అతిథులుగా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్, డీఎస్పీ వెంకటేశ్వర రావు పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ వయవృద్ధులను ఎవరు హింసించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. యువత తమ తల్లిదండ్రులపై ప్రేమ అభిమానం చూపించాలని, వృద్ధాప్యంలో వారి బాగోగులు చూడాలని సూచించారు. అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ఎవరైనా సీనియర్ సిటిజన్ హింసించిన, వారికి పోషణ, రక్షణ, లేని ఎడల సంబంధిత అధికారితో కేసు నమోదు చేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే.సుధారాణి, వయోవృద్ధులు వయోవృద్ధుల సంఘాలు, విద్యార్థులు, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్లీనర్ల ద్వారా తొలగించిన తర్వాతే కొనుగోలు

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**టీ మీడియా ,నవంబర్ 15,వనపర్తి :**

వరి కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రైతులు తెచ్చిన ధాన్యంలో తాలు ఉంటే, క్లీనర్ల ద్వారా తొలగించిన తర్వాతే కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ వనపర్తి మండల పరిధిలోని పెద్దగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులు రైతుల ధాన్యం రిజిస్ట్రేషన్లకు సంబంధించిన రిజిస్టర్ల నిర్వహణను పరిశీలించారు. రైతులు తెచ్చిన ధాన్యాన్ని తెచ్చినట్లుగా రిజిస్టర్లలో నమోదు చేయాలని, తేమ శాతాన్ని కూడా ప్రతిరోజు చెక్ చేసి రిజిస్టర్లలో నమోదు చేయాలని సూచించారు.

కలెక్టర్ మాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రైతులు తెచ్చిన ధాన్యంలో తాలు ఉంటే, క్లీనర్ల ద్వారా తొలగించిన తర్వాతే కొనుగోలు చేయాలని ఆదేశించారు. నిర్దేశించిన తేమ శాతం వచ్చిన వెంటనే కొనుగోలు చేసి ధాన్యాన్ని కేటాయించిన రైస్ మిల్లుకు తరలించాలని సూచించారు. రైస్ మిల్లు కు తరలించిన అనంతరం అక్కడ వేగంగా అన్లోడ్ చేసి ట్రక్ షీట్లు తెప్పించుకొని రైతులకు వేగంగా నగదు పడే విధంగా చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల అధికారికి సూచించారు.అదేవిధంగా కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. పాక్స్ కొనుగోలు కేంద్రం నిర్వాహకులు కూడా అక్కడికే వచ్చి ధాన్యం కొనుగోలు నిర్వహిస్తుండడంతో ఇబ్బందికరంగా ఉందని ఐకెపి నిర్వాహకులు సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల అధికారికి కలెక్టర్ సూచించారు. జిల్లా పౌర సరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, తహ సిల్దార్ రమేష్ రెడ్డి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఆర్‌జేడీ దురదృష్టం

(మొదటిపేజీ తరువాయి..)

బిహార్ అసెంబ్లీలో మొత్తం 243 స్థానాలు ఉన్నాయి. ఈ ఎన్నికల్లో అధికార ఎన్‌డీఏ కూటమి 202 సీట్లు సాధించింది. ఇది నాలుగింట మూడు వంతుల మెజారిటీ. అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి 200 మార్కును దాటడం ఇది రెండోసారి. 2010 ఎన్నికల్లో ఏకంగా 206 సీట్లను సాధించిన రికార్డు దానికి ఉంది. ఈ ఎన్నికల్లో మజ్లిస్ పార్టీ ఐదు స్థానాలను, బహుజన్ సమాజ్ పార్టీ ఒక స్థానాన్ని గెల్చుకున్నాయి. ప్రముఖ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ నేతృత్వంలోని జన్ సురాజ్ పార్టీ విస్తృత ప్రచారం చేసినప్పటికీ ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది.

**ఫలితాలను తిరస్కరించిన రాహుల్ గాంధీ :** లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బిహార్ ఎన్నికల ఫలితాలను తిరస్కరించారు. ఎన్నికల్లో ప్రారంభం నుంచి తమకు అన్యాయమే జరుగుతోందని ఆయన ఆరోపించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుందని వెల్లడించారు.

**ఫలితాలు ఇలా ఎందుకొచ్చాయో అధ్యయనం చేస్తాం : ఖర్గే**

బిహార్ ఎన్నికల ఫలితాలు ఇలా ఎందుకొచ్చాయో తెలుసుకునేందుకు లోతుగా అధ్యయనం చేస్తామని కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే తెలిపారు. దీని వెనుక దాగిన అసలు కారణాలను తెలుసుకొని తీరుతామన్నారు.

**ఇది పట్టపగలు జరిగిన దోపిడీ : పవన్ ఖేరా**

బిహార్ ఎన్నికల ఫలితాలు అనేవి పట్టపగలు జరిగిన దోపిడీ లాంటివని కాంగ్రెస్ నేత పవన్ ఖేరా ఆరోపించారు. కొందరు దొంగలు దాక్కొని దొంగతనానికి పాల్పడుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు.

**ఓట్ల చోరీతో ఫలితాలను ప్రభావితం చేశారు: జైరాం రమేశ్**

“ప్రధానమంత్రి, కేంద్ర హోంమంత్రి, ఎన్నికల సంఘం కలిసి పెద్ద ఎత్తున ఓట్ల దొంగతనానికి పాల్పడి బిహార్ ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేశారు” అని కాంగ్రెస్ అధికార ప్రతినిధి జైరాం రమేశ్ ఆరోపించారు.




## హామీల అమలు సాధ్యమేనా...?

(మొదటిపేజీ తరువాయి..)

బిహార్‌లోని పట్టణాల్లో నిరుద్యోగ రేటు 9.6% మేర ఉన్నట్టు తేలింది. ఇవి ఈ ఏడాది జులై నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో తేలిన లెక్కలు. జాతీయ సగటుతో పోల్చుకుంటే ఇది చాలా ఎక్కువ. ఇక గ్రామీణ ప్రాంతాల్లోనూ 4.3% మేర నిరుద్యోగం ఉందని ఇదే సర్వే లెక్కలు చెబుతున్నాయి.ఇప్పుడు అందరి ప్రశ్న ఒకటే. ఆ స్థాయిలో ఉద్యోగాలు ఎలా సృష్టిస్తారు అని. స్థానికంగా చక్కెర కర్మాగారాలు ఏర్పాటు చేసి ఉద్యోగాలు అందిస్తామన్న హామీలు బిహార్‌లో ఎన్నికలు వచ్చిన ప్రతిసారీ వినిపిస్తూనే ఉంటాయి. అయినా ఎలాంటి మార్పు రాకపోవడం వల్ల యువత కాస్త అసహనంగానే ఉంది. ఆ మధ్య ఎడ్యుకేషన్ డెవలప్‌మెంట్ ఆఫీసర్స్?కి సంబంధించి 930 పోస్టులు పడితే, దాదాపు పది లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. అంటే అక్కడ పోటీ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. బిహార్ జనాభాతో పోల్చితే అక్కడ ఉన్న ఐటీఐల సంఖ్య కూడా చాలా తక్కువ. ప్రభుత్వరంగంలో 150 వరకు ప్రైవేటుతో కలిపితే 1350 వరకే ఐటీఐలు ఉన్నాయి. ఈ కారణంగా కూడా నిరుద్యోగం పెరుగుతోందన్న అభిప్రాయాలున్నాయి. మరి ఈ సమస్యను కూటమి ప్రభుత్వం ఎలా పరిష్కరిస్తుందనేదే కీలకంగా మారింది.

### పరిశ్రమలు లేకపోతే ఉద్యోగాలు ఎలా వస్తాయ్..?

మరో సవాలు ఏంటంటే, కార్మికులు వలస వెళ్లకుండా స్థానికంగా ఉపాధి కల్పించడం. నిజానికి బిహార్?ని లేబర్ సప్లయర్ రాష్ట్రంగా పిలుస్తారు. అంటే ఇక్కడి నుంచే దేశం నలు మూలలకు కార్మికులు వెళ్లి పనులు చేస్తుంటారు. వాళ్లకు సొంత రాష్ట్రంలో ఉపాధి లేక ఇలా వేరే రాష్ట్రాలకు వలస వెళ్తున్నారు. తక్కువ కూలీ తీసుకోవడం, ఎక్కువ పని చేయడం లాంటి వాటి వల్ల బిహార్ కూలీలకు మార్కెట్?లో డిమాండ్ పెరుగుతూనే ఉంది. కానీ ఇక్కడ గుర్తించాల్సిన విషయం ఏంటంటే బిహార్?లో అసలు ఎందుకు ఉపాధి దొరకడం లేదు అని. అందుకు ఒకే ఒక కారణం పారిశ్రామికీకరణ లేకపోవడం. ఎక్కడైతే పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయో అప్పుడు స్థానికంగా ఉపాధి అవకాశాలు దొరుకుతాయి. కానీ బిహార్ ఈ విషయంలో వెనకబడుతోంది.

ఈ నేపథ్యంలోనే రానున్న అయిదేళ్లలో రూ.50లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చేలా రూ.వేల కోట్లు కావాల్సిందే..ఒక విశ్లేషణ ప్రకారం, బిహార్‌లో ఎన్?డీఏ ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలంటే కనీసం రూ.37వేల కోట్లు అవసరం అవుతాయని అంచనా. అంటే అదనంగా ఇంత బడ్జెట్‌ని ప్రత్యేకంగా కేటాయించాల్సి వస్తుంది. ఒకప్పుడు మిల్స్‌కి హబ్‌గా ఉండేవి బిహార్‌లోని పలు ప్రాంతాలు. కానీ ప్రస్తుతం ఆ మిల్స్ పరిస్థితి దారుణంగా ఉంది. కొత్త కార్మికులు ఎవరూ చేరడం లేదు. పాతవారికి జీతాలు ఇవ్వలేని దుస్థితి. అందుకే ఇక్కడి వారంతా పొరుగు రాష్ట్రాలకు వెళ్లి ఉపాధి వెతుక్కుంటున్నారు. ఆ సమస్యకూ ఓ పరిష్కారం చూపాలి.

### రైతుల మాటేమిటి..?

ఇక పీఎమ్ కిసాన్ టాపప్. ప్రస్తుతం రైతులకు ఏడాదికి రూ.6 వేలు ఇస్తుండగా దానికి మరో మరో రూ.3 వేలు కలిపి ఇస్తామన్నదే ఈ హామీ సారాంశం. ఈ హామీ నెరవేర్చాలంటే అదనంగా రూ.22 వేల కోట్ల మేర ఖర్చవుతుందని అంచనా. 125 యూనిట్ల వరకూ ఉచితంగా విద్యుత్ అందిస్తామని ఇచ్చిన హామీ కూడా ఓ రకంగా విజయాన్ని అందించింది. ఇది అమలు చేయడానికి మాత్రం ఆర్థిక ఒత్తిడి ఎదుర్కోక తప్పదు. ప్రాథమిక అంచనాల ప్రకారం, ఈ పథకం అమలుకు ఏటా రూ.3,800 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుంది. మరి ఈ మేర భారాన్ని ప్రభుత్వం ఎలా మోస్తుంది అన్నది కూడా పరిశీలించాలి. ఉచితాలకు వ్యతిరేకం అంటూనే బిహార్‌లో మాత్రం ఈ ఉచిత పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇవ్వడం కొసమెరుపు.